# ఎదురుదెబ్బ

— మంజులా శివానందం

చీకటిని చీల్చు కొస్తున్న కాంతి రేఖలా వచ్చి ఆగింది పాసింజరు బండి.

చేతిలో ఉన్న సంచీని భద్రంగా పట్టుకుని మెల్లగా రై లెక్కాడు వెంకట రామయ్య. కంపార్ట్‌మెంట్‌లోని జనం మత్తుగా జోగుతున్నారు. రై లాగడం గమనించిన ఒకరిద్దరు మాత్రం బయటికి తొంగి చూసి, తిరిగి తమ స్థానాల్లో సర్దుకుని కూర్చున్నారు.

సీటు చివరగా ఉన్న ఖాళీ స్థలంలో కూర్చున్నాడు వెంకటరామయ్య. ప్రయాణీకులకు ఏ మాత్రం నిద్రాభంగం కలిగించ కూడదన్నట్టుగా మెల్లగా కదిలింది రైలు బండి.

కంపార్ట్‌మెంటులోని దీపాలు మసక మసకగా వెలుగుతున్నాయి. బయటి నుంచి కిటికీల గుండా వస్తున్న ఈదురు గాలికి లోపలి జనం వణికిపోతూ మరింత ముడుచుకొని కూర్చున్నారు.

వెంకటరామయ్య ఒకసారి చుట్టూ పరకాయించి చూసి చేతిలో ఉన్న సంచిలో నుంచి ఒక కాగితాన్ని బయటకు తీశాడు. అది క్రిందటి రోజు అతని కొడుకు సత్యం దగ్గర నుంచి వచ్చిన ఉత్తరం. ఉత్తరాన్ని ఆప్యాయంగా తెరిచి చూసుకుని తిరిగి లోపల పెట్టుకున్నాడు. అతని కనుకొనల్లో నిలచిన నీటి బిందువులు ఆనంద భాష్పాలేనని ముఖంలో కనబడే కాంతిని బట్టి తెలుస్తోంది.

** ** **

రెక్కాడితే గానీ డొక్కాడని చిన్న రైతు కుటుంబంలో పుట్టాడు వెంకటరామయ్య. విధి ఆడే చెలగాటంలో భాగంగా పది సంవత్సరాలకే ...ల్లి దండ్రులను పోగొట్టుకున్నాడు. దిక్కు లేని ...ంకటరాముణ్ణి చేరదీసి తన ఇంట్లో సేద్యానికి ...ట్టుకున్నాడు ఆ ఊరి పెద్ద. ఆ రోజు నుంచి దొర ...నే తండ్రిగా, దొరగారి భార్యనే తల్లిగా భావిస్తూ ...్చాడు రాముడు. తల్లిదండ్రులు పోతూ పోతూ ...కు వదిలిపెట్టి పోయిన ఎకరా పొలాన్ని గూడా ...గారి భూమితో కలిపి సేద్యం చేసేవాడు. ఆ ...ంలో వచ్చే రాబడి ఎంత, ఏమిటి అని ...చించేవాడు కాదు. దొరసాని పెట్టే పట్టెడు ...కులే పరమాన్నంగా భావించి పగలంత ... లరిగేటట్టుగా కష్టించి, రాత్రుల్లో వీధి అరుగు ... పడి నిద్రపోయేవాడు.

...లం ఇట్టే తిరిగిపోయింది. కోర మీసాలతో, నిగ ...ాడే నేరేడు పండు రంగుతో, దండ ...ంతో వీధిలో వెళుతున్న రాముణ్ణి చూసి, పల్లెలోని పెళ్ళి కాని ప్రతి ఆడపడుచూ మనసు పారేసుకుంది. అయితే రాముని మనసు మాత్రం మేనమామ కూతురు మాలక్ష్మి మీదే. దొరగారింట్లో సొంత మనిషిలా మెలుగుతున్న రాముడికి సంతోషంగా పిల్ల నివ్వడానికి ఒప్పుకున్నాడు మేనమామ.

దొరగారింటి ముంగిట వేసిన పచ్చని పందిట్లో మనసులోని మధురోహలు సన్నాయి వాద్యంతో శ్రుతి కలుపుతుండగా మాలక్ష్మి మెడలో తాళి కట్టాడు రాముడు.

"మీ ఇద్దరి కోసం మరో ఇల్లెందుకులే రాముడూ! మన పెరట్లో ఉన్న రేకుల షెడ్డు ఖాళీగానే ఉందిగా! దాంట్లో ఉండిపొండి" అన్న దొరగారి ఔదార్యానికి ఉప్పొంగిపోతూ మనసులోనే చేతులెత్తి నమస్కరించాడు రాముడు.

రెండేళ్ళపాటు రాముడి జీవితం ఆకాశానికి మూడే బార లన్నంత ఆహ్లాదంగా గడిచిపోయింది. మాలక్ష్మికి రాముడి తోడిదే జీవితం. రాముడికి మాలక్ష్మి అంటే ప్రాణం. వాళ్ళ అన్యోన్య దాంపత్యం ఒక మగ బిడ్డ రూపంలో ఫలించింది. బిడ్డను చేతిలోకి తీసుకుని "నా బిడ్డ దొరిండ్లల్లో పుట్టాల్సినోడు! అయితే నేం కష్టపడి చదివిద్దాం, పై చదువులు చదివి గవర్నమెంటు నౌకరీ చేస్తాడు" అంటూ మురిసిపోయేది తల్లి. బిడ్డపైన తల్లి పెట్టుకున్న ఆశలను నిజం చేయాలని కలలు గనేవాడు రాముడు.


కాలం ఎప్పుడూ ఒకేలా నడవదు. ఒకప్పుడు పూలు చల్లి, మరొకప్పుడు నిప్పులు కిరిపించడం దాని స్వభావం. ఓ రోజు పొలంలో పని చేసి తన కోసం అన్నం కూడా తినకుండా ఎదురు చూస్తే మాలక్ష్మిని తలుచుకుంటూ గబగబా ఇంటి కొస్తున్నాడు రాముడు. గాలిలో కొట్టుకొచ్చినట్టుగా రొప్పుకుంటూ, రోజుకుంటూ పరుగెత్తుకొచ్చిన వ్యక్తి "ఒరే ఒరే రాముడూ! చెప్పరాని ఘోరం జరిగిపోయిందఇరా నాయనా! నీ పెండ్లాం బాయిలో దూకిందిరా తండ్రీ!" అంటూ ఆక్రోశించాడు.

స్థాణు వయ్యాడు రాముడు. అది తిరుగులేని దెబ్బ. వెన్నెముక విరిగినట్లై, గుండె నిలువునా చీలినట్లై అతను జీవచ్ఛవంలా మారిపోయాడు.

జరగవలసిన పనులన్నీ రాముడితో నిమిత్త లేకుండానే జరిగిపోయాయి. కాని అతని మనసులో చెలరేగుతున్న ప్రశ్నలకు మాత్రం ఎవరూ సమాధాం చెప్పలేకపోయారు.

నెలరోజులపాటు పిచ్చి వాడిలా వీథుల్లో తిరిగాడు రాముడు. కనికరించిన ఏ అమ్మైనా పట్టె డన్నం పెట్టేది. "పోయిన దాన్ని తలుచుకుని ఉన్న బిడ్డను గూడా పోగొట్టుకుంటావా? వెళ్ళి బిడ్డను చూసుకో' అంటూ సానుభూతి వాక్యాలు పలికేవారు అమ్మలక్కలు.

రాముడు మనసు దిటవు చేసుకున్నాడు. మనుమల కన్నా మాకులే నయమనుకుని తన





బాధను చెట్టుకు; చేమకూ చెప్పుకునేవాడు. "మాలక్ష్మికి నే నేం తక్కువ చేశాను? ఏం కొరత చేశానని ఇలాంటి పని చేసింది?" అనుకుంటూ బిడ్డను ఒళ్ళో వేసుకుని గంటల తరబడి రోధించేవాడు.

బిడ్డ పెరుగుతూ ఉన్నాడు. నడకలు నేర్చుకుంటున్న బిడ్డ కోసం ప్రాపంచిక జీవితంలోకి తిరిగి అడుగు పెట్టక తప్పలేదు రాముడికి. చిన్న చిన్న మాటలు ముద్దు ముద్దుగా పలుకుతున్న బిడ్డను చూసి మాలక్ష్మి వాడిపైన పెట్టుకున్న ఆశల్ని గుర్తుకు తెచ్చుకున్నాడు రాముడు. బిడ్డకు పలక కొనిపెట్టాలని తలుపు వెనుక దీపం గూడులో చిల్లర కోసం వెతికాడు. 'ఏదో గొలుసు లాంటిది చేతికి తగిలింది. తీసి చూశాడు. అది దొరగారి మెళ్ళో వేలాడే పులిగోరు పతకం గల బంగారు గొలుసు. 'తన చావుకు కారణం తెలిపే ఆధారాన్ని భద్రంగా దాచిపెట్టే పోయిందన్నమాట మాలక్ష్మి' - విషయం అర్థమైన రాముడు చేతుల్లో ముఖం దాచుకుని బావురు మన్నాడు. తండ్రి ఎందు కేడుస్తున్నాడో అర్థం కాక బిడ్డ బిక్కమొహం పెట్టాడు.

కాళ్ళకు చుట్టుకున్న బిడ్డను దగ్గరకు తీసుకుని "ఇన్నాళ్ళూ చల్లటి చెట్టు నీడలో ఉన్నా ననుకున్నానే గానీ, అది పడగ నీడ అని ఇప్పుడే తెలుసుకున్నానురా చిట్టి తండ్రీ!" అంటూ మనసులో కుమిలిపోయాడు రాముడు.

అయితే తనకు జరిగిన అన్యాయాన్ని లోకానికి తెలియపరచాలన్న ఆసక్తి రాముడికి లేకపోయింది. కొండతో ఢీకొనే పాటి శక్తి యుక్తులు తనకు లేవని అతనికి తెలుసు. అయితే ఒకటి. బలవంతమైన సర్పం కూడా చలిచీమల చేతిలో చిక్కిందంటే శక్తిహీనమై నశిస్తుంది. అలాంటి ఒక చలిచీమగా తన బిడ్డను రూపొందిస్తే చా లనుకున్నాడు. మరునాడే మూటా ముల్లే సర్దుకుని బిడ్డ నెత్తుకుని దొర దగ్గరకు వెళ్ళాడు. "నా కేమిటో ఈ ఊళ్ళో ఉండబుద్ధి కాలేదు దొరా! కన్ను మూసినా, కన్ను తెరిచినా మాలక్ష్మే జ్ఞాపకం వస్తా ఉండాది. నా మడికయ్య మీరే తీసుకోండి. దాని ధర లెక్కగట్టి నా కిప్పించండి" అన్నాడు.

చదువుతున్న పత్రికను కింద పెట్టి "ఆ చె భూమి ఖరీదు ఎంతనుకుంటున్నావురా? అన భూమి సేద్యానికి పనికి రాదనీ, పంచాయతీ బ బిల్డింగ్ అక్కడ కట్టాలనీ ఎప్పు నిర్ణయమైపోయింది. ఇంద, ఇది తీసుకో' అం అయిదు వంద రూపాయల నోట్లు రాము చేతిలో పెట్టాడు దొర.

మౌనంగా ఊరు వదిలాడు రాముడు. తరువాత జీవితంలో రాముడు చెయ్యని ప లేదు. రిక్షా లాగాడు. మూటలు మోశాడు.

ఇళ్లల్లో తోట పని చేశాడు. అయితే ఏ పని చేస్తున్నా అతని లక్ష్యం ఒక్కటే బిడ్డను చదివించాలి. చదివిన చదువుకు సార్ధకమైన ఉద్యోగాన్ని బిడ్డ చేపడితే చూడాలి.

దాదాపు ఇరవై ఏళ్ళ కృషి ఫలించిన రోజు వెంకటరామయ్య ఆనందానికి అవధులు లేకుండా పోయింది. పోలీస్ డిపార్ట్‌మెంటులో ఎస్.ఐ.గా రిక్రూటయి, ట్రైయినింగుకు వెళ్తున్న సత్యాన్ని రైలెక్కిస్తూ "ఒరే సత్తెం! నీ కీ పోలీసుద్దోగం దేముడిచ్చిన వర మనుకో! ఆరు నూరైనా, నూరు ఆరైనా మంచి పక్కన్నే నిలబడు. చెడును చీల్చి పారెయ్! నీ డూటీ నువ్వు చేయడంలో వాడబ్బ పాలాచ్చుడికైనా బయపడొద్దు" అంటూ హితవు చెప్పాడు వెంకటరామయ్య.

వెంకట రామయ్య మాటలు రైలు చేస్తున్న రొదలోనూ, ప్లాట్‌ఫారంపైన చెలరేగుతున్న ప్రయాణికుల కోలాహలంలోనూ కలిసిపోయాయి. బహుశా తండ్రి తనకు జాగ్రత్తలు చెబుతున్నాడేమో నని ఊహించి "నన్ను గురించి నువ్వే మీ దిగులు పెట్టుకోకు నాన్నా! నీ ఆరోగ్యం సంగతి జాగ్రత్త!" అన్నాడు సత్యం.

ట్రైయినింగు పూర్తయ్యాక స్వంత జిల్లాలోనే

## స్వంత డబ్బా

"మీ అన్నయ్య పెళ్ళయింది - వదిన కాపురాని కొచ్చిందేమో. ఎలా ఉంది మీ వదిన" అడిగింది నీరజ.

"ఎప్పుడూ సొంతడబ్బా కొడుతుందే. నేను ఇన్నేసి వందల చీరలు కడతాను. అదెవరికైనా చెప్పానా? పదహారు తులాల బంగారపు నగలున్నాయని ప్రదర్శిస్తానా? ఏదో వారానికి నాలుగుసార్లు వేసుకోవడం తప్ప. ఇంతందంగా ఉన్నా విర్రవీగానా?" ఇంకో ఏదో సోది చెబుతూ ఉన్న శైలజ వంక చూస్తూ ఉండిపోయింది నీరజ.

వాలి వీణామాధురి
[హైదరాబాదు]

తనకు 'పోస్టు' ఇచ్చినట్లు సత్యం దగ్గర నుంచి వచ్చిన ఉత్తరాన్ని చూడగానే వెంకటరామయ్యకు తాను కోరిన కోన్లో వాన కురిసి నట్టయింది. కొద్ది రోజులు పని చేశాక వీలు కాగానే తండ్రి దగ్గరకొస్తున్నట్టు రాశాడు సత్యం. కానీ ఇంత సమీపానికి వచ్చిన తరువాత కూడా కొడుకును చూడకుండా ఉండటం అసాధ్య మనిపించింది వెంకటరామయ్యకు. మరునాటి ఉదయం రైల్లోనే పట్టణానికి బయలుదేరాడు.

రైలు ఆగడంతో ఆలోచనల నుండి తేరుకుని కిందికి దిగాడు వెంకటరామయ్య.

గంట ఎనిమిది దాటింది. సూర్యకిరణాలు కొంచెం కొంచెంగా వేడిని పుంజుకుంటున్నాయి. ప్లాట్‌ఫారంలో ఉన్న కొళాయి దగ్గరకు వెళ్ళి శుభ్రంగా ముఖం కడుక్కుని రైల్వే స్టేషన్ నుంచి రోడ్డు మీదికొచ్చాడు వెంకటరామయ్య. రోడ్డు మీద పది, పదిహేను లారీలు ఒకదాని తరువాత ఒకటిగా వెళుతుండడం వల్ల ఐదు నిమిషాల పాటు రోడ్డు క్రాస్ చెయ్యడానికి వీలు లేకపోయింది. లారీలలోని జనం ఏమిటో నినాదాలు చేస్తూ బిగ్గరగా అరుస్తున్నారు. వెంకటరామయ్య పక్కనే నిలబడి ఉన్న ఒక వ్యక్తితో "ఏంటండీ బాబూ ఈ గలాటా?" అని ప్రశ్నించాడు.

"మంత్రిగా రొస్తున్నారులే పెద్దాయనా! పది గంటలకు బస్ స్టాండ్ పక్కన మీటింగు. దానికి పట్నంలో ఉన్న జనం చాలరని పల్లెల నుంచి కూడా తోలుకొస్తున్నారు" అన్నా డా వ్యక్తి.

రోడ్లో హడావుడి తగ్గిన తరువాత పోలీస్ స్టేషన్ వైపుగా నడవసాగాడు వెంకటరామయ్య. మధ్య మధ్య పోలీస్ స్టేషన్‌కు దారి అడిగి కనుక్కుంటూ వెళ్ళడంవల్ల అక్కడికి చేరుకునేటప్పటికి తొమ్మిది గంట లయింది. పోలీస్ స్టేషన్ ముందు నిలబడి



ఉన్న కానిస్టేబుల్ దగ్గరకు వెళ్ళి "ఇనస్పెక్టర్ సత్తెనారాయణ వున్నాడా అండీ లోపల" అంటూ ప్రశ్నించాడు వెంకటరామయ్య.

'ఎస్.ఐ.గారిని 'ఉన్నాడా' అంటూ ప్రశ్నించడానికి ఈ ముసలాడికి ఎంత ధైర్యం' అనుకుంటూ "ఏం, ఆయనతో నీకేం పని?" అంటూ హూంకరించాడు కానిస్టేబుల్.

"ప నుండే వచ్చానులెండి! ఉన్నాడో లేడో చెప్పండి" నిదానంగానే అడిగాడు వెంకటరామయ్య.

"లేరు ఊళ్ళోకి మంత్రిగా రొస్తుంటే ఎస్.ఐ. గారు స్టేషన్‌లో కూర్చుంటా రటయ్యా ఎక్కడయినా? బందోబస్తు కోసం మీటింగు జరిగే చోటికి వెళ్ళారు. వెళ్ళు వెళ్ళు" అన్నాడు కానిస్టేబులు ఈ 'విషయం కూడా తెలియదా' అన్నట్టు చూస్తూ.

వెంకటరామయ్య వెనుదిరిగి బస్ స్టాండు వైపుగా నడవసాగాడు. మైక్‌లో ఎవరో స్థానిక రాజకీయవేత్త మంత్రిగారి గొప్పతనాన్ని గూర్చి పొగడడం రెండు ఫర్లాంగుల వరకు వినిపిస్తూ ఉంది. మీటింగు జరుగుతున్నచోట వేసిన పందిళ్ళను దాటుకుని చుట్టూ కంచెలా నిలబడిపోయి ఉన్నారు జనం. వాళ్ళను 'కూచో, కూచో' అంటూ అదమాయిస్తున్నారు పోలీసువాళ్ళు. మెల్లగా వొక చివరకు వెళ్ళి ఏదో శంకుస్థాపన సందర్భంలో వేసిన శిలాఫలకానికి ఆనుకుని నిలబడ్డాడు వెంకటరామయ్య. తన కొడుకు కనిపిస్తా డేమోనని కాకీ బట్టలు వేసుకొన్న పోలీసు ఆఫీసర్ల వైపు పరకాయించి చూడసాగాడు.

ఇంతలో "ఇప్పుడు మంత్రిగారు మాట్లాడతారు" అన్న ప్రకటన వినిపించింది. వెంటనే వెంకటరామయ్య చూపులు కూడా స్టేజీ మీదకు మళ్ళాయి. "అయ్యలారా! అమ్మలారా! నా ప్రియమైన ప్రజలారా!" అంటూ ప్రారంభించారు మంత్రిగారు.

వింటున్న వెంకటరామయ్య ఉలిక్కిపడ్డాడు, ఆ గొంతుక మరెవరిదో కాదు, తన పచ్చటి సంసారాన్ని బుగ్గిపాలు చేసిన దొరగారిదే! పాపాల సంఖ్య పెరుగుతున్నట్టే అతని అధికార పరిధి కూడా విస్తరించి పల్లె దాటి, పట్నం దాటి, రాజధాని వరకు వ్యాపించిందన్న మాట! మంత్రిగారి సంబోధనకు చప్పట్లు కొడుతూ ఉప్పొంగిపోతున్న జనాన్ని సానుభూతిగా చూడసాగాడు వెంకటరామయ్య.

మంత్రిగారు ప్రసంగాన్ని కొనసాగించారు "ఈ రోజు సుదినం - అని చెప్పుకోగలిగే అవకాశం లభించినందుకు నేనెంతైనా ఆనందిస్తున్నాను. నిజానికిది నా పాలిటికి దుర్దినం కావలసింది. కొంచెంలో ప్రమాదం తప్పినందుకు నాతో పాటు మీరు గూడా సంతోషిస్తున్నా రనుకుంటాను. కారులో నుంచీ కిందికి దిగుతున్న నన్ను పూలమాలతో బాటు కత్తివేటుకు గురి చేయబోయిన ఒక దుర్మార్గుణ్ణి అతి లాఘవంగా పట్టుకుని, నన్ను కాపాడి, తన బాధ్యతను ఎంతో సమర్థవంతంగా నిర్వహించారు ఈ ఊరికి కొత్తగా వచ్చిన ఎస్.ఐ. సత్యనారాయణగారు. ఆ గలాభాలో ఎస్.ఐ.గారి చేతికి దెబ్బ కూడా తగిలినందుకు నేను చాలా విచారిస్తున్నాను. అతన్ని మీ తరఫున, నా తరఫున, ప్రభుత్వం తరఫున అభినందిస్తున్నాను."


మిన్ను విరిగి మీద పడ్డట్టుగా అయింది వెంకటరామయ్యకు. శక్తినంతటికీ కూడదీసుకుని స్టేజీ పైకి చూశాడు. తన పక్కనే కాకీ దుస్తులతో నిలబడి ఉన్న ఎస్.ఐ. సత్యనారాయణను వెన్ను తడుతూ ప్రశంసిస్తున్నారు మంత్రిగారు. మంత్రిగారి మెప్పుదలను వినయంగా తల వంచి, చిరునవ్వుతో స్వీకరిస్తున్నాడు సత్యనారాయణ.

వెంకటరామయ్యకు తన శరీరంలోని రక్తనాళాలన్నీ ఒక్కసారిగా పుటుక్కున తెగిపోతున్నట్టనిపించింది.

దావానలంలా వ్యాపిస్తున్న అవినీతిని, అన్యాయాన్ని అరికట్టి ధర్మ దేవతకు గొడుగు పడత డనుకున్న తన కొడుకు అవినీతికే రక్షకుడుగా, అధర్మానికే సంరక్షకుడుగా నిలబడి ఉన్నాడు.

వెంకటరామయ్య కళ్ళ ఎదుట ప్రపంచం గిర్రున తిరుగుతున్నట్లు తోచింది. నిల్చునే ఓపిక లేక అతడు కటిక నేలపైన కుప్ప కూలిపోయాడు.

వెంకటరామయ్య చెవులు చిల్లులు పడేటట్టుగా మంత్రిగారి ప్రసంగంతో మైకు గొంతు చించుకుంటూనే ఉంది. ★



### ఉపాయం

"పక్కింటి వాళ్ళ కోళ్ళను మీ ఇంటి ఆవరణలోకి రాకుండా ఎలా చేసుకున్నావ్?"

"చాలా సులభమైన ఉపాయంతో. ఓ రోజు ఓ నాలుగు కోడిగుడ్లను కొనుక్కొచ్చాను. వాటిని ఆవరణలో ఉంచి పక్కింటాయనను పిలుచుకు వచ్చి - మీ కోళ్ళు మా ఆవరణలో గుడ్లు పెట్టాయి" అని చూపించాను. మరు రోజు నుంచి వాళ్ళ కోళ్ళు మా ఇంటి ఆవరణలోకి రానే లేదు."

చాగాపురం నాగేశ్వరరావు

## బాల్యం తప్పిపోయింది

నేను బాల్యాన్ని ప్రమాదవశాత్తు కాదు
పెరుగుతు పెరుగుతు తెలియకుండానే మరిచిపోయాను
తెలిస్తే పెరిగేవాడిని కాదేమో !
అప్పటి పిట్టగూళ్ళు సముద్రంలోకి కొట్టుకునిపోయాయి
నాపై ఇప్పుడు పిట్టగూళ్ళను మింగిన సముద్రం నర్తిస్తోంది
అప్పటి గాలిపటం తెగి వీథుల పేర్లు లేని వినువీథుల్లో ఎక్కడో-
మిగిలిన దారం చేతిలో చిక్కుపడిపోయింది !
నేను ఊగిన తొట్లె అటకెక్కింది
అమ్మ ఊపితే వచ్చే నిద్ర ఇప్పుడు అర్ధరాత్రి పడకమీద
లోక వేదనతో నిలువునా ఊగిపోతే బ్రహ్మముహూర్తంలో
వస్తోంది !

★

బాల్యం రామచిలుక ఎక్కడికో ఎగిరిపోయింది !
బాల్యం కాగితం పడవ ఎక్కడో వీథి కాలువలో నాని నా
ముద్దైపోయింది
బాల్యం నవ్వు విచారగ్రస్తమైన కవితైపోయింది
బాల్యం పలక బద్దలైపోయింది
బాల్యం దుస్తులు ఇరుకైనాయి
అంతరాంతరాల్లోని ఎన్ని ద్వారాలు తెరుచుకున్నా
ఇప్పుడు బాల్యంతో తాదాత్మ్యం పొందలేం
మనం పెద్ద వాళ్ళమైపోయాం !
బాల్యంలో ఎన్నోసార్లు దారి తెలియక తప్పిపోయాం
ఇప్పుడు మననుండి బాల్యం తప్పిపోయింది !

-కందాళై రాఘవాచా